# రాజులందరికీ రారాజు యేసు

## యేసుకు లోబడాలని పిల్లలకు బోధించండి.

**ప్రార్థన :** "మా తండ్రీ! తాము యేసును ప్రేమిస్తున్నందున ఆయనకు లోబడడానికి పిల్లలకు సహాయం చేయి"

క్రింది వాటి నుండి ఏదైనా ఒక దానినిగానీ లేదా అన్నింటినిగానీ పిల్లల అభ్యాసం కొరకు ఎన్నుకొండి.

ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయిగానీ లేదా టీచర్‌గానీ లూకా 7:1–10 నుండి యేసుకు లోబడిన సైనికుని కథను చెప్పాలి లేదా చదవాలి. రోమీయుడైన ఒక సైన్యాధ్యికారి, ఒక శతాధిపతి, ఒక గొప్ప రాజుకు లోబడడమంటే ఏమిటో గ్రహించాడు.

ఒకవేళ వీలైతే క్రింద ఇవ్వబడిన రోమా సైనికుని బొమ్మను గీయమనీ లేదా రంగులు వేయమని పిల్లలకు చెప్పండి.

కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి.

- రోమా సైనికుడు తన కొరకు ఏం చేయమని యేసునడిగాడు? (3వ వచనం చూడండి)
- ఆ సైనికునికి సహాయం చేయమని యేసును ఎవరడిగారు? (3వ వచనం)
- యేసును కలుసుకోవడానికి సైనికుడు ఎందుకు బయయటికి రాలేదు? (7వ వచనం తనకా అర్హతలేదని అతడనుకొన్నాడు)
- యేసు అందరినీ పరిపాలించేవాడని నమ్మిన ఆ సైనికుడు యేసునందు తనకున్న విశ్వాసాన్ని ఎలా చూపించాడు. (7–8 వచనాలు)
- ఆ సైనికుడు యేసుపట్ల విధేయతను ఎలా కనపర్చాడు? (7వ వచనం. అనారోగ్యంగా ఉన్న సేవకుడు స్వస్థత నొందుతాడన్న యేసు మాటలను అతడు విశ్లేషించాడు.



ఈ కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి. పిల్లలతో మీ సమయాన్ని వెచ్చించి నాటికను సిద్ధం చేయండి. కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు.

**పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

**కథకుడు**

**శతాధిపతి**

**సైనికుడు**

**యేసు**

**చిన్నపిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

**సేవకుడు**

**యూదులు** (శతాధిపతి స్నేహితులు)

**నాటిక, మొదటి భాగం, లూకా 7:1–7**

**కథకుడు :** కథలోని మొదటి భాగం చెప్పి “శతాధిపతి యొక్క సేవకుడు ఏమంటున్నాడో వినండి” అనాలి.

**సేవకుడు :** అయ్యా నాకు ఆరోగ్యం ఏమీ బాగాలేదు. నేను చనిపోతున్నానని నాకు తెలుసు.

**శతాధిపతి :** యేసు కపెర్నహూముకు వచ్చాడు. ఆయన నిన్ను స్వస్థపర్చగలడు. నేను ఆయనకు కబురు పంపిస్తాను. అని చెప్పి తన యూదా స్నేహితులతో “నా స్నేహితులారా! నా సేవకుడు చావబోతున్నాడు. అతన్ని స్వస్థపర్చమని దయచేసి యేసును వేడుకొండి. స్వయంగా వెళ్ళి ఆయనను వేడుకొనే అర్హత నాకు లేదు. ఆయనెంతో గొప్పవాడు” అనాలి.

**యూదులు :** నీ కొరకు వెళ్తాం! అని చెప్పి యేసు దగ్గరికి వెళ్ళి “యేసూ దయచేసి మాతో రా! తన సేవకున్ని స్వస్థపర్చమని రోమా శతాధిపతి వేడుకొంటున్నాడు. అతడు చాలా మంచివాడు. మా పట్ల ఎంతో శ్రద్ధతీసుకొంటాడు. మా సినగోగును నిర్మించాడు”

**యేసు :** నేను మీతో కూడ వస్తాను.

**నాటిక, రెండవ భాగం, లూకా 7:7–10**

**కథకుడు :** కథలోని రెండవ భాగం చెప్పి “శతాధిపతి ఏమంటున్నాడో వినండి” అనాలి.

**శతాధిపతి :** “నేను యేసును కలుసుకోవడానికి అర్హున్ని కాను. ఆయన ఒక మాట సెలవిస్తే చాలు నా సేవకుడు బాగుపడతాడు” అని అంటూ ఒక సైనికుని వైపు చూసి “నీ వెళ్ళి ఆయనకు విషయం చెప్పు” అనాలి.

**సైనికుడు :** సెల్యూట్ చేస్తూ “అలాగే సర్” అంటూ యేసు దగ్గరికి వెళ్ళాలి.

**యూదులు :** ఆ శతాధిపతి ఇల్లు ఇక్కడికెంతో దూర లేదు. దయచేసి తొందరగా రండి. అదిగో అతడొక సైనికున్ని కూడ పంపించాడు.

**సైనికుడు :** యేసు నొద్దకు వెళ్ళి “అయ్యా నీవెంతో గొప్ప వాడివని మా యజమానికి తెలుసు నీవు ఆజ్ఞాపిస్తే దానికి వెంటనే లోబడాలని కూడా అతనికి తెలుసు. దయచేసి అతని సేవకునిలో ఉన్న అనారోగ్యాన్ని వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపించు!”

**యేసు :** ఈ సైనికుని యొక్క యజమానికి ఆజ్ఞకు లోబడడం అంటే ఏమిటో తెలుసు. నా ఆజ్ఞలకు అధికారముందని అతడు గ్రహించాడు. ఈ అనారోగ్యం మీద నాకు అధికారం శక్తి ఉన్నాయని అతడు నమ్ముతున్నాడు. అంత గొప్ప విశ్వాసం కలిగిన వ్యక్తిని నేను ఇంత వరకు ఇశ్రాయేలీయులలో చూడలేదు.

**కథకుడు :** ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఆరాధన నడిపించే ముఖ్యనాయకునితో మాట్లాడి,

- ఆరాధన సమమయంలో పిల్లలు పెద్దల ముందు నాటిక ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను పిల్లలు పెద్దలనడగవచ్చు.
- కవితలు, లేదా పాటలు లేదా పిల్లలు సిద్ధం చేసుకొన్న మరే అంశాన్నైనా ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.

**పిల్లలను అడగండి :** యేసు మనకు ఆజ్ఞాపించిన విషయాలేమిటి? మనం వేటికి లోబడాలి? అని పిల్లలనడగండి.

కొన్ని దేశాలలో రాజుల ధరించే "కిరీటం" యొక్క **పటం గీయండి** పిల్లలను దానిని చూస్తూ గీయమనండి.

- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి. ఆ తర్వాత వచ్చే ఆరాధన సమయంలో పిల్లలు ఆ పటాలను పెద్దలకు చూపించాలి. యేసే రాజులకు రాజు అని ఆ పటం వివరిస్తుందని పిల్లలు వివరించాలి. మనమాయనను ప్రేమిస్తున్నాం గనుక ఆయనకు లోబడతాం.



రాజులకు రాజు యోహాను 14:15లో చెప్పిన విషయాన్ని **కంఠస్థం చేయండి.** "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలు గైకొంటారు".

**కవిత :** మత్తయి 28:18,19,20 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు.

నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.

మనం యేసుకు లోబడడానికి ఎందుకు ఇష్టపడతామో వివరిస్తూ **పెద్ద పిల్లలు ఒక పద్యం** లేదా పాట లేదా ఒక చిన్న కథ వ్రాయాలి.

**ప్రార్థన :** ప్రభువా, మేము నీ మాటలు వినడానికి ఇష్టపడుతున్నాం. వాటిని ఆచరణలోపెట్టాలని కూడా ఆశిస్తున్నాం. నీవు రాజులకు రాజువు మేము నిన్ను ప్రేమిస్తున్నాం గనుక నీకు లోబడాలనుకొంటున్నాం.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net